క్లుప్తంగా

నిర్మల్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు

నిర్మల్‌టౌన్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏవైనా ఇబ్బందులుంటే పట్టణ ప్రజలు 90366 61070 నంబర్‌లో సంప్రదిస్తే 24 గంటలపాటు తక్షణ సహాయ చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

గ్రామదేవతల పండుగ


గోదావరి జలాలను తెస్తున్న గ్రామస్తులు

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్‌లో ఆదివారం గ్రామదేవతల పండుగ ఘనంగా నిర్వహించారు. ఉదయం వీడీసీ ఆధ్వర్యంలో పీచర సమీపంలోని గోదావరి నది నుంచి జలాలను తీసుకొచ్చి గ్రామదేవతలకు అభిషేకం చేశారు. అనంతరం గ్రామదేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు గోదావరి జలాలను వీధులగుండా ఊరేగింపుగా తీసుకొచ్చారు.

నీరు విడుదల చేయాలి

సారంగపూర్: మండలంలోని స్వర్ణ ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయకట్టు రైతులు వరినాట్లకు సిద్ధమయ్యారని.. మరి కొందరు వెదజల్లే విధానంలో వరి సాగు కు ఉపక్రమించారని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి మూడు ప్రధాన కాలువలకు సాగు నీరందించాలని కోరారు.

డీజీపీని కలిసిన ఎస్సై


డీజీపీతో లోకేశ్వరం ఎస్సై సక్రియానాయక్

లోకేశ్వరం: లోకేశ్వరం ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సక్రియానాయక్ ఆదివారం డీజీపీ జితేందర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 1995లో జితేందర్ నిర్మల్ ఏఎస్పీగా పని చేసిన సమయంలో సక్రియానాయక్ వారికి గన్‌మన్‌గా విధులు నిర్వర్తించారు.

గజ్జలమ్మదేవికి పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి అమ్మవారి ఆలయాల్లో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. అర్చకులు గజ్జలమ్మదేవికి అభిషేకం చేశారు. అలంకరణ అనంతరం నిర్వహించిన పల్లకిసేవలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదం పంపిణీ చేశారు.

మహాలక్ష్మి బోనాలు

భైంసాటౌన్: ఆషాఢమాసం సందర్భంగా పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయంలో ఆదివారం మహిళలు అమ్మవార్లకు బోనాలను నైవేద్యంగా సమర్పించారు. పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

మొక్కలు నాటాలి


సబ్‌స్టేషన్‌లో మొక్క నాటుతున్న సిబ్బంది

కడెం: వన మహోత్సవంలో భాగంగా మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో ఆదివారం మొక్కలు నాటారు. భవిష్యత్ తరాల బాగు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఏఈఈ సుమన్‌కుమార్ పేర్కొన్నారు. ఇందులో విద్యుత్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్షపునీరు తొలగింపు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్‌లో శనివారం రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ఇళ్ల పక్కల వర్షపు నీరు చేరి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో కాలనీ వాసులు ఆదివారం మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్‌కు సమస్యను వివరించారు. స్పందించిన చైర్మన్ పొక్లెయిన్ సాయంతో వర్షపు నీరు తొలగింపజేయించి సమస్య పరిష్కరించారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు


కుంటాల: కల్లూర్ బాబా ఆలయంలో కీర్తనలు ఆలపిస్తున్న భక్తులు

లక్ష్మణచాంద: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మునిపెల్లి సాయిబాబా ఆలయంలో, నంది విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వీధుల్లో పల్లకిసేవ నిర్వహించారు.

కుంటాల: మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంతోపాటు రెండో షిర్డీగా ప్రసిద్ధి చెందిన కల్లూర్ సాయిబాబా ఆలయాల్లో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. బాబా ఆలయంలో సంకీర్తన, సప్తాహం ముగిశాయి. అర్చకులు ప్రకాశ్‌జోషి, రమేశ్, సాయికృష్ణ ఆధ్వర్యంలో బాబాకు మంగళస్నానం, అభిషేకం, అలంకరణ, అర్చన నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

కుంటాలలోని హనుమాన్ గురుస్వామి భుజంగం గణపతి, అయ్యప్ప గురుస్వామి జక్కని గజేందర్‌ను హనుమాన్ సేవాసమితి, అయ్యప్ప సేవాసమితి సభ్యులు సన్మానించారు.

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని పింజారిగుట్ట ఉదాసి మఠంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఉదాసి మఠం గురువు జ్వాల దాస్ మహారాజ్ చిత్రపటానికి పూజలు చేశారు. ఇందులో భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని కన్కపూర్ శివారులోని బ్రహ్మేశ్వరాలయంలోని శివాలయంలో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ సత్యానంద స్వామిజీ సమాధి వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు శ్రీనివాస్‌రావు, చిన్నారెడ్డి, విఠల్ రెడ్డి, జనార్ధన్, గంగాధర్, లింగారెడ్డి, దత్తు, భూమారెడ్డి, శ్రీనివాస్, రమణారెడ్డి, రమేశ్‌రెడ్డి, హన్మాగౌడ్, మధు, సుదర్శన్, రఘులు ఉన్నారు.

సోన్: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని ఆలయాలలో గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ అయ్యప్పస్వామి ఆలయంలో గురుస్వామి నర్సారెడ్డి ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం నర్సారెడ్డిని ఆయన శిష్యులు సన్మానించారు. న్యూవెల్మల్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి, సాయిబాబా ఆలయంలో వీడీసీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. వీడీసీ చైర్మన్ రోడ్డ రాజేశ్వర్, కోశాధికారి గజ్జల గంగాధర్, రామకృష్ణ, నీలేశ్‌కుమార్ పాల్గొన్నారు.


సోన్: కడ్తాల్‌లో అయ్యప్ప ఆలయ గురుస్వామి నర్సారెడ్డిని సన్మానిస్తున్న శిష్యులు

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994–95లో పదోతరగతి చదివిన తమకు పాఠాలు చెప్పిన గురువులు సురేఖరాణి, వసంత, శ్రీదేవి నివాసాలకు వెళ్లి పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ పడిగెల కాశీనాథ్ దంపతులను సన్మానించారు. అంతకుముందు సాయిబాబా ఆలయంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్, ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.

సారంగపూర్: మండలంలోని సాయినగర్, యాకర్‌పెల్లి సాయిబాబా ఆలయాలతోపాటు ప్యారమూర్ దత్తాశ్రమాల్లో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాల్లో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజలు, దత్తాశ్రమ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి, లింగారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.


లోకేశ్వరం: కన్కపూర్ బ్రహ్మేశ్వరాలయంలో ..


లక్ష్మణచాంద: మునిపెల్లిలో గ్రామస్తుల పూజలు

వివేకానంద ఆవాసంలో..

భైంసాటౌన్: పట్టణంలోని వివేకానంద అనాథ పిల్లల ఆవాసంలో ఆదివారం గురుపౌర్ణిమ నిర్వహించారు. వ్యాసమహర్షి చిత్రపటానికి, భరతమాత చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం యజ్ఞం నిర్వహించారు. ఆవాస ప్రముఖ్ లింగారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

బుద్ధుడి బోధనలు ఆచరణీయం

భైంసారూరల్: బుద్ధుడి బోధనలు ఆచరిస్తే సమాజంలో ఉన్నత జీవనం సాగించవచ్చని ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బౌద్ధాచార్యులు ప్రసంజీత్ హేమ్లే అన్నారు. మండలంలోని బాబుల్‌గావ్ గ్రామంలో ఆదివారం బీఎస్ఐ ఆధ్వర్యంలో వర్షావాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ, బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాబుల్‌గావ్ సభ్యులు అశోక్‌సోన్ కాంబ్లే, దేవిదాస్, గంగాధర్, త్రిషన్, మీరాతాయి, లక్ష్మి, రేఖ, సునీత, బాబుల్‌గావ్ జై భీమ్ యువ యూత్, బౌద్ధ ఉపాసిక, ఉపాసకులు, బౌద్ధాచార్యులు, కేంద్రీయ శిక్షకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


బాసర : మాట్లాడుతున్న అధ్యక్షుడు రమేశ్‌బాబు

బాసర: బుద్ధుడి బోధనలను ఆచరిస్తే మానవ జీవితానికి పరిపూర్ణత లభిస్తుందని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా(బీఎస్ఐ) జిల్లా అధ్యక్షుడు రమేశ్ బాబు వాగ్మారే అన్నారు. బాసర మండలం టాక్లీ గ్రామంలోని ఆనంద్ బుద్ధవిహార్‌లో ఆదివారం బీఎస్ఐ ఆధ్వర్యంలో వర్షావాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్, బుద్ధుడి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ రాష్ట్ర సంస్కార్ ఉపాధ్యక్షులు అబరావు వాగ్మారే, ఉత్తర తెలంగాణ రాష్ట్ర సమతా సైనిక్‌దళ్ ఉపాధ్యక్షుడు నారాయణ వాగ్మారే, బౌద్ధ ఉపాసకులు శంకర్ కాలేశర్, సంజీవ్ క్షీరసాగర్, లక్ష్మణ్ గడ్పాలె, గంగాధర్ గడ్పాలె, ఆనందరావు, రామారావు వాగ్మారే, సంజీవ్ సుస్లేకర్, రమేశ్ ధావస్, తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞత సభలో జిల్లా నాయకులు

నిర్మల్‌ఖిల్లా: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులతోపాటు పండిత, పీఈటీల అప్‌గ్రేడేషన్ ప్రక్రియను సజావుగా పూర్తిచేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కృతజ్ఞతాసభలో పీఆర్టీయూ నిర్మల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాటకారి సాయన్న, చక్రాల హరిప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సమస్యలను పీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం రాష్ట్ర కమిటీ నాయకులు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానించారు.

24న నిర్మల్‌లో..

జిల్లా కేంద్రంలోని ప్రియదర్శినినగర్‌లో ఈనెల 24న ఉదయం 10 గంటలకు పీఆర్టీయూ సంఘ భవన ప్రారంభోత్సవం, సాయంత్రం నాలుగు గంటలకు విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో సన్మాన కార్యక్రమం ఉంటుందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాటకారి సాయన్న చక్రాల హరిప్రసాద్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉమాకర్‌రెడ్డి, పర్వతి సత్యనారాయణతోపాటు రాష్ట్ర కమిటీనాయకులు, ఇతర జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానించనునుట్లు పేర్కొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని సాగర్ కాలనీలో ఉన్న డవ్ వృద్ధాశ్రమంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వృద్ధులకు స్వయంగా వడ్డించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్, లక్ష్మీనారాయణగౌడ్, జోన్ చైర్మన్ లక్కడి రాజేశ్వర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, బాపురెడ్డి, రమణ, కన్నయ్య పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో..

ముథోల్ : మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు గౌడ సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్‌గౌడ్, కార్తీక్‌గౌడ్, ఆకుల మురళిగౌడ్, అంజీగౌడ్, దత్తాత్రిగౌడ్, సాయిబాబాగౌడ్, ప్రవీణ్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, తిరుపతిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

కూలీలు ఉపాధి పనులకు వెళ్లాలి

లోకేశ్వరం: ఉపాధి పనులకు కూలీలు విధిగా వెళ్లాలని సామాజిక తనిఖీ డీఆర్పీ చిరంజీవి అన్నారు. ఆదివారం మండలంలోని రాజూర గ్రామంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా డీఆర్పీ మాట్లాడుతూ పనులకు వచ్చిన కూలీలు మాస్టర్‌రోల్‌లో సంతకాలు చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో రూ.49 లక్షలకు సంబంధించిన పనుల వివరాలను పరిశీలించారు. టీఏ రవీందర్, ఎఫ్ఏ ప్రసాద్, కూలీలు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కుంటాల: వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై రజనీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని అర్లి(కే)జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని హెచ్చరించారు. వారి వెంట ఏఎస్సై రాందాస్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆకట్టుకుంటున్న గొడుగులు

వర్షంలో బయటకు వెళ్లాలంటే గొడుగు లేదా రెయిన్‌కోట్ తప్పనిసరి. సీజన్ కావడంతో నిర్మల్‌లో ప్రధానరోడ్ల పక్కన దుకాణాల్లో రంగురంగుల గొడుగులు, రెయిన్‌కోట్లు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. తడవకుండా, ఆకర్షణీయంగా వివిధ డి జైన్లు ఉండటంతో వీటిని కొనుగోలు చేసేందుకు జనం ఆసక్తి కనబరుస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్









చిన్నారి చికిత్సకు ఎమ్మెల్యే అండ

- ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన వెడ్మ బొజ్జు
- మెరుగైన వైద్యం అందించాలని సూచన


ఫోన్‌లో రిమ్స్ డైరెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కడెం: మండలంలోని మాసాయిపేట్ గ్రామానికి చెందిన లావణ్య–చిరంజీవి దంపతుల మూడేళ్ల కూతురు చికిత్సకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అండగా నిలిచారు. ఆదివారం ఆయన గ్రామానికి వచ్చి చిన్నారి పరిస్థితి తెలుసుకున్నారు. గత నెల 30న చిన్నారిపై వేడినూనె పడటంతో తీవ్రంగా గాయపడింది. ప్లాస్టిక్ సర్జరీ చేయించాలని వైద్యులు సూచించగా పేదకుటుంబం కావడంతో దాతల సాయం కోరుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం బాలిక కుటుంబానికి రూ.10వేలను సాయంగా అందించారు. అనంతరం అంబారిపేట్ గ్రామంలో పలు వురు అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి ఆర్థికసాయం అందించారు. వారి వెంట నాయకులు మల్లేశ్, సతీశ్ రెడ్డి, కోల శ్రీనివాస్, భూమేశ్, సాగర్, రమేశ్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

దాతల సాయం..

చిన్నారి పరిస్థితి తెలుసుకున్న పలువురు దాతలు సాయం అందిస్తున్నారు. ఆదివారం ప్రియా సింగిరెడ్డి రూ.10వేలు, లక్ష్మణ్, విజయ్, రామ్ తదితరులు సాయం అందించారు.

‘సీడీపీవోపై అవినీతి ఆరోపణలు అబద్ధం’


మాట్లాడుతున్న నాయకులు

ఖానాపూర్: ఖానాపూర్ ఐసీడీఎస్ సీడీపీవో సరితపై వస్తున్న అవినీతి ఆరోపణల్లో అబద్ధమని.. వాటిల్లో నిజం లేదని ఆదివాసీ కులాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశంలో ఖానాపూర్ సార్‌మేడి అంకుశ్‌రావు, మామడ సార్‌మేడి ఆడెం మధులు, ఆదివాసీ సంఘం పెంబి మండలాధ్యక్షుడు టేకం భీంరావు, మండల ఉపాధ్యక్షులు మాడావి సుంగు, తుడుందెబ్బ పెంబి మండలాధ్యక్షుడు వెడ్మ శేఖర్, ఖానాపూర్ మండల అధ్యక్షుడు మాడావి లింగు మాట్లాడారు. ఆరోపణలపై తాము ఖానాపూర్, కడెం, పెంబి, మామడ మండలాల్లో చేసిన పరిశీలనలో అవాస్తవమని తేలిందన్నారు. పెంబి మండలం షేట్‌పల్లి పరిధిలోని రాంగూడ టీచర్‌తోపాటు కొందరు నాయకులు వారి స్వార్థం కోసం ఆదివాసీలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. సదరు టీచర్ తన వ్యక్తిగత విషయాలను కప్పిపుచ్చుకునేందుకు కొందరు నాయకులతో కలిసి దళిత అధికారిపై చేస్తున్న తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సూచించారు. సమావేశంలో కుడిమెత మధు, సహదేవ్, నైతం మారుతి, పెంద్రం దత్తురాం, వసంత్‌రావు, దుర్గు, ఆత్రం బాపురావు, మాడావి దేవరావు, సూర్యభాను తదితరులు ఉన్నారు.

‘గెలుపే లక్ష్యంగా పనిచేయండి’


మాట్లాడుతున్న బీజేపీ పట్టణ కమిటీ నాయకులు

భైంసాటౌన్: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కలిసి పనిచేయాలని ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ తాడేవారి సాయినాథ్ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడాలని.. 14 వార్డు స్థానాల్లో గెలిచి మున్సిపల్‌ను కైవసం చేసుకోవాలని నిర్ణయించారు. అనంతరం సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్దాను సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మల్లేశ్, కౌన్సిలర్ గౌతం, నాయకులు రావుల పోశెట్టి, సాహెబ్‌రావు, పట్టణ ఉపాధ్యక్షుడు నందు, పట్టణ ప్రధాన కార్యదర్శి కిరణ్, గోపాల్ సూత్రావే, దశరథ్, మాణిక్, తోట రాజు తదితరులు ఉన్నారు.

కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డు


దిలావార్‌పూర్ వెళ్లే మార్గంలో కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డు

- రెండు మార్గాల్లో నిలిచిన రాకపోకలు
- వాహనదారులకు తప్పని ఇక్కట్లు
- ముందే హెచ్చరించిన ‘సాక్షి’
- స్పందించని యంత్రాంగం

ఖానాపూర్: మండలంలోని దిలావార్‌పూర్ గ్రామం నుంచి ఖానాపూర్ మార్గంలోని రెంకోనివాగుపై చేపట్టిన వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక మట్టి రోడ్డు శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కొట్టుకుపోయింది. దీంతో రెండు మండలాలకు చెందిన సుమారు 20 గ్రామాల ప్రజలు, రైతులు నానా ఇక్కట్లు పడుతున్నారు. ఆదివారం అధికారులు ఈ రోడ్డును మూసివేశారు. దీంతో ఈ మార్గంలో ఇరువైపులా రాకపోకలు సాగించే ప్రజలు సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరం అదనంగా ప్రయాణించి పట్టణ శివారులోని కుమురంభీం చౌరస్తా మీదుగా రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది.

తర్లపాడ్ మార్గంలోనూ దెబ్బతిన్న రోడ్డు..

మండలంలోని తర్లపాడ్ గ్రామం నుంచి ఖానాపూర్ వచ్చే మార్గంలోని రెంకోనివాగుపై జరుగుతున్న వంతెన నిర్మాణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు సైతం భారీ వర్షాలకు కోతకు గురైంది. దీంతో అధికారులు రాకపోకలు నిలిపివేసి రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. ఈ మార్గం గుండా పెంబి, కడెం, మంచిర్యాల వైపు వెళ్లే వాహనదారులు కుమురంభీం చౌరస్తా నుంచి తిరిగి వెళ్తున్నారు. ఆర్ అండ్‌బీ డీఈ మల్లారెడ్డి పర్యవేక్షణలో, ఏఈ విజయలక్ష్మి, తదితరులు మరమ్మతులు చేయిస్తున్నారు.



రెండు నెలల కిందటే హెచ్చరించిన ‘సాక్షి’

మండలంలోని దిలావార్‌పూర్, తర్లపాడ్ గ్రామాలకు వెళ్లే మార్గంలో ఉన్న రెంకోనివాగుపై వంతెన నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్లతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ‘తాత్కాలిక రోడ్లతో ఇక్కట్లు’ శీర్షికన మే 16న సాక్షిలో కథనం ప్రచురితమైంది. రెండు నెలల కిందట ‘సాక్షి’ అధికార యంత్రాగాన్ని అప్రమత్తం చేసినప్పటికీ వారు సకాలంలో స్పందించలేదు. వంతెన పనులు పూర్తి చేయకపోవడంతోపాటు తాత్కాలిక రోడ్డు వరదను తట్టుకునేలా సిద్ధం చేయలేదు. దీంతో పలు మండలాలకు చెందిన సుమారు 20కిపైగా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇప్పటికైనా తాత్కాలిక రోడ్డు మరమ్మతులు వేగవంతంగా చేసి రాకపోకలు పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

సన్మానం

భైంసాటౌన్: పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు జాదవ్ ప్రకాశ్, గంధం సాయినాథ్, పల్సి పద్మ, అబ్దుల్ హైమద్‌లు పదోన్నతి పొందారు. ఆదివారం వారిని ప్రిన్సిపాల్ జబ్బార్, ఉపాధ్యాయులు సన్మానించారు.